ప్రజాశక్తి

బుధవారం 30 ఆగస్టు 2023   8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



పసికందును అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం, పసికందు (అంతర్‌చిత్రంలో)

చేతి సంచిలో పసికందు

ఆటోలో తరలిస్తుండగా గుర్తించిన డ్రైవర్ ● పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఐదు రోజుల పసికందును చేతి సంచిలో వేసుకుని ఆటోలో వెళుతున్న ఓ వృద్ధుడిని ఆటో డ్రైవర్ పోలీసులకు అప్పగించిన సంఘటన సోమవారం రాత్రి కొండపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. కొండపల్లి నుండి శాంతినగర్ వెళ్లాలని చెప్పి పసికిందును సంచిలో వేసుకుని 72 ఏళ్ల వృద్ధుడు ఆటోలో ప్రయాణిస్తుండగా పసికందు ఏడుపు వినిపించింది. దీంతో అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్ ఎక్కడికి వెళ్లాలని అడుగగా, ఆ వృద్ధుడు పొంతన లేని సమాధానం చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన ఆటో డ్రైవర్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వృద్ధుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పసికందును కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఫోన్లో ఉన్న నెంబర్ల ఆధారంగా పసికందు తల్లిదండ్రులను పిహెచ్‌సి వద్దకు పిలిపించి విచారించారు. ఈ విచారణలో పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంనకు చెందిన దంపతులకు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఐదు రోజుల క్రితం పిల్లలు జన్మించారు. అందులో మగబిడ్డకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో నాటు వైద్యం చేయించేందుకు తెలిసిన ఓ నర్స్ సహాయంతో దూరపు బంధువైన వృద్ధుడికి అప్పగించినట్లు చెబుతున్నారు. అయితే తల్లిదండ్రులు చెబుతున్న దానిలో వాస్తవం లేదని స్థానికులు అంటున్నారు. అసలు విషయం తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. పసికందును సురక్షితంగా 108లో ఆస్పత్రికి తరలించారు. ఎంతో బాధ్యతగా వ్యవహరించిన ఆటో డ్రైవర్‌ను సిఐ పి.శ్రీను అభినందించారు.

బందరు పోర్టు డ్రెడ్జింగ్ పనులు ప్రారంభం

సౌత్‌బ్రేక్ వాటర్ పనుల జరుగుతున్న దృశ్యం



● పూర్తి కావచ్చిన నార్త్ బ్రేక్ వాటర్ పనులు
● సౌత్ బ్రేక్ వాటర్లో 500 మీటర్ల పనులు పూర్తి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి


బందరు పోర్టు నిర్మాణ పనుల్లో పురోగతి కనిపిస్తోంది. నార్త్ బ్రేక్ వాటర్ పనులు పూర్తి కావచ్చాయి. సౌత్ బ్రేక్ వాటర్ పనులు కొంత మేర పూర్తయ్యాయి. ఈపనులు కొనసాగిస్తూనే కాంట్రాక్టు సంస్థ తాజాగా డ్రెడ్జింగ్ పనులను ప్రారంభించింది. తొలిదశ నాలుగు బెర్త్‌ల్లో ముందుగా మల్టీ పర్పస్ అవసరాలకు అవసరమైన ఒక బెర్త్ నిర్మాణానికి కాంట్రాక్టు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనిలో భాగంగా బెర్త్‌ల నిర్మాణానికి అవసరమైన ఫైల్స్ (పిల్లర్లు) ఫౌండేషన్‌కు సన్నాహాలు చేస్తోంది. దీనికి అవసరమైన ఎలైన్‌మెంట్ పనులను కాంట్రాక్టు సంస్థ పూర్తి చేసింది. మొదటి దశలో నాలుగు బెర్త్‌ల నిర్మాణానికి ఒడ్డునుంచి సముద్రంలోపలికి 12.8 కిలో మీటర్లు మేర 16 నుంచి 18 మీటర్ల లోతులో డ్రెడ్జింగ్ చేయాల్సి ఉంది. 46 మిలియన్ క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాలి. కాంట్రాక్టు సంస్థ మెగా ఇంజినీరింగ్ తాజాగా డ్రెడ్జింగ్ పనులను ప్రారంభించి లక్షా 35 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని డ్రెడ్జింగ్ ద్వారా వెలుపలకు తోడింది. డ్రెడ్జింగ్ చేసిన ప్రాంతంలో సముద్రపు అలల తాకిడికి తిరిగి మట్టి పూడిక పడకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే తొలుత బ్రేక్ వాటర్ వర్కులను ప్రారంభించింది. నార్త్ బ్రేక్ వాటర్ 250 మీటర్లకుగాను 222 మీటర్లు, సౌత్ 2,075 మీటర్లకుగాను 500 మీటర్లు పూర్తి చేసింది.

గోడౌన్ల నిర్మాణానికి సాయిల్ కంపార్షన్ పనులు

పోర్టు ప్రాంతంలో గోడౌన్ల నిర్మాణానికి 500 ఎకరాలు కేటాయించారు. ఈ ప్రాంతంలో మట్టి నిర్మాణాలకు అనుగుణంగా ఉండదు. భారీ గోడౌన్లు నిర్మిస్తే కుంగిపోయే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితి తలెత్తకుండా కంపార్షన్ పనులు చేపట్టారు. భూమి లోపలి పొరల్లో నీటిని తొలగించి మట్టిని గట్టిపరుస్తున్నారు. ఇప్పటికి 20 ఎకరాల్లో ఈ పనులు పూర్తయ్యాయి.

నిధుల లభ్యతతోనే వేగం

మేలో బందరు పోర్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. దీనికి ముందుగానే పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ రూ.3,994 కోట్లు రుణాన్ని మంజూరు చేసింది. ఈ క్రమంలో కాంట్రాక్టు సంస్థ చేసిన పనులకు సంబంధించి ఎప్పటి బిల్లులు అప్పుడు చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఈక్రమంలోనే పోర్టు నిర్మాణ పనులు వేగంగా సాగుతునట్లు చెబుతున్నారు.



డ్రెడ్జింగ్ పనులు

తెలుగు భాషకు వన్నెతెచ్చిన గిడుగు

ప్రముఖ రచయిత్రి వేమూరి సత్యవతి



గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సత్యవతి, మధు, ఉషా, నారాయణ, మురళీకృష్ణ, తులసీరావు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : గిడుగు రామ్మూర్తిని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తెలుగు భాషా వైతాళికుడు గిడుగు రామ్మూర్తి 160వ జయంతిని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. ముందుగా గిడుగు చిత్రపటానికి ప్రముఖ రచయిత్రి వేమూరి సత్యవతి, ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు తదితరులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యవతి ముఖ్య వక్తగా మాట్లాడుతూ మాతృభాషలో మాధుర్యం ఉంటుందని, ఈ వాస్తవాన్ని గమనించి, అందరూ తెలుగు భాషాభివృద్ధిని ఒక నినాదంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. గ్రాంధికంలో ఉన్న వచనాన్ని వాడుకభాషలోకి తీసుకువచ్చి తెలుగుభాషలో ఉన్న అందాన్ని లోకానికి చాటిచెప్పిన మహనీయుడన్నారు. సాంఘిక దురాచారాలకు (మిగతా 6లో)

కలెక్టర్ డిల్లీరావు



కలెక్టర్ కార్యాలయం నుండి నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్, డిఆర్‌ఒ కె.మోహన్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు భాష ఔనత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ భాషలో గొప్పదైన, కమ్మనిదైన తెలుగు భాషకు మించిన భాష మరొకటి లేదని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. అందుకే దేశభాషలందు తెలుగలెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. తెలుగు అధికార భాష సంఘం, ఎన్‌టిఆర్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద కలెక్టర్ డిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తి పంతులు అని, ఆయన జన్మదినమైన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో (మిగతా 6లో)



అవార్డులను బహూకరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

క్రీడల్లో వ్యాయామ ఉపాధ్యాయులే కీలకం

అవార్డుల బహూకరణలో కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : యువత క్రీడా రంగంలో రాణించేందుకు తొలి మెట్టుగా ఉండేది వ్యాయామ ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనపరిచిన వ్యాయామ ఉపాధ్యాయులకు మంగళవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డులను బహుకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ హాకీలో మణికట్టు మాంత్రికుడు ధ్యానచంద్‌ని స్ఫూర్తిగా తీసుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా యువత రాణించాలని ఆకాంక్షించారు. విద్యా రంగంలో ఏర్పడిన పోటీ తత్వాన్ని ఎదుర్కొనేందుకు విద్యార్థులు ఎక్కువ సమయాన్ని కేటాయించేలా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యార్థులలో సరైన శారీరక వ్యాయమం లభించనందున మానసిక వికాసాన్ని పొందలేకపోతున్నారన్నారు. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రాథమిక విద్య దశ నుండే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకునేలా ప్రోత్సహించాల్సిన భాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు (మిగతా 6లో)

అధిక ధరలకు వ్యతిరేకంగా సమరభేరి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా జరిగే సమర భేరి కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో సమరభేరిని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

భవానీపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు, నిరుద్యోగం, కరెంటు గ్యాస్ రేట్లు, నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే సమరభేరి కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 4వ తేదీన కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని 44, 45 డివిజన్ల ఆధ్వర్యంలో లేబర్ కాలనీ, కొండ బిడి ప్రాంతంలో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచార కార్యక్రమం, ఇంటింటికి ప్రజలకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమర భేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ ప్రచారంలో నగర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

తిరువూరు : సమరభేరి వాల్ పోస్టర్లను తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు కార్యకర్తలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

నందిగామ : పెంచిన కరెంటు ఛార్జీలు నిత్యవసర వస్తువు ధరలు తగ్గించాలని నందిగామ 18వ వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్ : బాంబే కాలనీలో మంగళవారం విద్యుత్ చార్జీల అదనపు భారాలపై, పెరిగిన నిత్యవసరాల అధిక రేట్లు పై, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో 4వ తేదీ వరకు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రతి డివిజన్ ప్రతి ఏరియాలో సంతకాల సేకరించి నాలుగో తేదీన కలెక్టర్ కార్యాలయాల దగ్గర మహా ధర్నాలు చేయాలని పిలుపునిచ్చింది.

ఇబ్రహీంపట్నం : సమరభేరి గోడపత్రికను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. కొండపల్లి సిపియం టౌన్ సెక్రటరీ యం మహేష్ పిలుపు నిచ్చారు. ప్రజలను పీడిస్తున్న అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎ విఠల్ రావు, ఇ కొండలరావు, మల్లెల సాంబశివరావు, షేక్ బాషా,కె కోటేశ్వరరావు, పి.బాబూరావు పాల్గొన్నారు.(ప్ర.వి)



నందిగామలో...


సింగ్‌నగర్‌లో...


తిరువూరులో...


భవానీపురంలో...


ఇబ్రహీంపట్నంలో...


జగ్గయ్యపేటలో...

5వ వార్డులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో 5వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్య పేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగో పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ నిత్యవసర ధరలు దిగిరావాలంటే జగన్ దిగిపోవాల్సిందేనన్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు పస్తులుండే పరిస్థితి సృష్టించింది అన్నారు.

విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో విద్యారంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 220 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అందజేశారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు సామినేని ఉదయ భాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి రామిని ఉపేంద్ర రెడ్డి కూతురు అనుపమ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శాంతి నగర్‌లో గల బి కన్వెన్షన్ హాల్‌లో ఎస్జీఎస్ కళాశాలలో 1974 బి 77 బికాం, బిఎ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం మంగళ వారం జరిగింది. ఈ సమ్మేళనానికి కొలపల్లి వెంకటేశ్వరరావు (బుల్లిబాబు), శ్రీరామ్ కనకదుర్గ ప్రసాద్, వసుపులేటి ప్రసాదు ఈ సమావేశం నిర్వహించడానికి అన్ని విధాలా సహాయాన్ని అందజేశారు. ఈ సమ్మేళనానికి సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ జీవిత పరిణామక్రమాలను క్లుప్తంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తన సహ విద్యార్థి మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం హాజరై తన జీవిత విశేషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారికి చదువులు బోధించిన అధ్యాపకులు మేజర్ ఎస్.వి.సత్యనారాయణ, లక్ష్మి నారాయణ, బి విజయలక్ష్మి, కె.సత్యనారాయణను ఘనంగా పూర్వ విద్యార్థులు సన్మానించారు.


అధికారికి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

నీటి సరఫరా కోసం ఆందోళన

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల పరిధి అనుములంక గ్రామంలో 20 రోజులుగా పంచాయతీ అధికారులు నీటి సరఫరా చేయడం లేదంటూ గ్రామస్తుల ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. కూలి, నాలి చేసుకొని ఇంటికొస్తే స్నానానికి సైతం నీళ్లు లేవని ఆరోపించారు. ఎన్ని రోజులు చూసిన ఇదే తంతని ఆవేదన చెందారు. పలుమార్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి విన్నవించిన ఫలితం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విషయమై అంశాలను వివరిస్తూ, వినతిపత్రాన్ని ఆ గ్రామ సచివాలయ కార్యదర్శి అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి నీటి సరఫరాకు కృషి చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు.

లోబ్రిడ్జి వద్ద మంచినీటి పైపులైను మరమ్మతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రకాశం బ్యారేజీ లోబ్రిడ్జి వద్ద మంచినీటి పైపుల మరమ్మత్తుల పనులను మంగళవారం 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) పరిశీలించారు. అక్కడ వున్న విఎంసి అధికారులైన ఇ.ఇ. మూర్తి, ఏఇ రాజేష్, డి.ఇ. శివాజీలను పనుల వివరాలు కార్పొరేటర్ చంటి అడిగి తెలుసుకున్నారు. దీనిపై విఎంసి అధికారులు స్పందిస్తూ పైపులైను పనులు ఈరోజు పూర్తిచేస్తామని, మంచినీటి సరఫరా బుధవారం ఉదయం నుంచి జరుగుతుందని వారు తెలిపారు. మల్లికార్జునపేట, అర్జున్ వీధిలోని ఉమ్మడి చంటి మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద 365 రోజులు తాగునీరు అందుబాటులో ఉంటుందని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా త్రాగునీరు తీసుకు వెళ్ళమని ఈ అవకాశం వినియోగించుకోవలసినదిగా కార్పొరేటర్ ఉమ్మడి చంటి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు : కార్పొరేటర్ సత్యబాబు

ప్రకాశం బ్యారేజీ లోబ్రిడ్జి వద్ద మంచినీటి పైపుల మరమ్మత్తుల పనులను మంగళవారం నగరపాలక సంస్థ అధికారులు చేపట్టారు. అయితే మంచినీటి పైపులైను పనులు చేపట్టినప్పుడు నీటికి ఇబ్బందులు లేకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా పనులు చేపట్టడంతో పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజ న్లలో మంచినీటికి ఇబ్బందులు నెలకొన్నాయని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అధికారుల తీరుపై మండిపడ్డారు. ముందుగా ప్రజలకు చెప్పకుండా పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టడంతో 50వ డివిజన్ మహంతిపురం, కొండ ప్రాంతంలో, అలాగే చుట్టుపక్కల డివిజన్లలో నీటికోసం మహిళలు అనేక అవస్థలకు గురయ్యారని తెలిపారు.


పైపులైన్ మరమ్మతు పనులు

మహిళల రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

ప్రజాశక్తి - భవానీపురం : ఈ మధ్యకాలంలో మహిళలపై విపరీతంగా పెరుగుతున్న లైంగిక దాడులు, హింస, హత్యలు అత్యాచారాలు చూస్తూ ఉంటే ఆడవాళ్లు గడప దాటి బయటకు రావడానికి భయపడే విధంగా ఉంటున్నాయని ఈ పరిస్థితులకు కారణం మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాలే కారణమని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల శేషమణి, గాదె ఆదిలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా 40వ డివిజన్ కార్పొరేటర్ ఓ మహిళ పట్ల లైంగిక వేధించారని మీడియాలో వచ్చిన కథనాలపై ఐద్వా నాయకులు స్పందిస్తూ కార్పొరేటర్ వద్దకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పించాలని వచ్చిన మహిళ పట్ల ఆయన వ్యవహరించిన తీరుపై పత్రికల్లో, యూట్యూబ్లోని వస్తున్న వార్తలు చూస్తుంటే సమాజంలో మహిళలకు రక్షణ లేదనే విషయం తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. రక్షణ శాఖ తగుచర్యలు తీసుకోవాలని ఐద్వా పశ్చిమ సిటీ కమిటీ అధ్యక్షులు కె.శేషమణి, కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, ఆఫీస్ బేరర్స్ స్వప్న, కె. ఉష, మంగ డిమాండ్ చేశారు.

ప్రతి ఇంటికీ కుళాయి

ప్రజాశక్తి - వత్సవాయి : పల్లెల్లో ప్రతి ఇంటింటికీ కుళాయి కనెక్షన్.పల్లెల్లోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా 3 కోట్ల 26 లక్షల రూపాయలతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కుళాయి పైపులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను పరిశీలించారు. ఉదయభాను మాట్లాడుతూ కలుషిత నీటి వల్లే మనుషులకు 80 శాతం మేర వ్యాధులు వస్తుంటాయని అటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ కుళాయి అందించడం సంతోషకరమన్నారు.

మున్సిపల్ చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణంలోని 24వ వార్డులో మంగళ వారం పర్యటిం చారు. ఈ సందర్భం గా రాఘ వేంద్ర మాట్లా డుతూ వార్డులో అన్ని రోడ్లను, డ్రైన్లను పరిశీ లించి నట్లు తెలి పారు. అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్లు, బోర్లు మొదలగునవి గురించి నూతనంగా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ 24వ వార్డులో శానిటేషన్ పనులు అధ్వానంగా ఉన్నాయని శానిటేషన్ సిబ్బందిని మందలిం చారు. విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : మెప్మా ఆధ్వర్యంలో చౌకగా భోజనంతో పాటు ఇతర ఆహార పదార్థాలు అందించ టానికి ప్రభుత్వం కృషి చేస్తు న్నదని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా భోజనం క్యాంటీన్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఆహార పదార్థాలను రుచి చూసి పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడి క్యాంటీన్ నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రూ.40 కే భోజనం అందించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జయరాం, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మినీ బస్టేషన్‌కు రూ.2 కోట్లు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : వాంబేకాలనీలో మినీ బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేసింది.

చట్టాల పట్ల అవగాహన ఉండాలి : జడ్జి లక్ష్మీ రాజ్యం

ప్రజాశక్తి - నందిగామ : చట్టాలు పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీ రాజ్యం పేర్కొన్నారు. మంగళ వారం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు జరిగిం ది. ముఖ్య అతిథిగా నందిగామ సబ్ కోర్టు సివిల్ జడ్జి వి. లక్ష్మీ రాజ్యం పాల్గొని చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీ జన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తుర్లపాటి కోటేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.




జడ్‌పి కార్యాలయంలో...



గుడివాడలో...



బంటుమిల్లిలో...



ఘంటసాలలో...



హనుమాన్‌జంక్షన్‌లో...



ఉయ్యూరులో...


ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): వ్యవహారిక భాష అభివృద్ధికి పాటుపడిన గిడుగు వెంకటరామ్మూర్తి చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. వ్యవహారిక భాషా పితామహులు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్పందన సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పండితులకే పరిమితమైన గ్రాంధిక భాషకు బదులుగా సామాన్య ప్రజలకు అర్ధమయ్యే విధంగా వ్యవహారిక భాషలో రచనలు, ఉద్యమాలు చేసిన సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ప్రశంసించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రిక కూచిపూడి నత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. తదనంతరం తెలుగు భాష అభివద్ధికి విశేషంగా కషి చేసిన పలువురు కవులు రచయితలు, నాట్యాచారులకు ప్రశంసాపత్రము, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. జిల్లా అధికార పాలన యంత్రాంగంలో తెలుగు భాషను అత్యధిక శాతం అమలు చేస్తున్న జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్‌ను, జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ అధికారి డి.ఏసురత్నం, జిల్లా బీసీ సేవల సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావులను సన్మానించారు. జడ్పీ ఆవరణలో తెలుగు తల్లి విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రాధాన్యత తగ్గుతున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జడ్పీ సీఈవో జ్యోతిబసు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం:** అమతతుల్యమైన తెలుగు భాషను కాపాడుకోవలసిన బాధ్యత నేటి విద్యార్థులపై ఉందని తెలుగు పండిట్ టి.రమణమూర్తి అన్నారు. మంగళవారం వికేఆర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. విద్యార్థులకు కథలు, సామెతలు, నాటికల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి నగదు రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు వినీలా కృష్ణ, శేషారత్నం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు**: ఉయ్యూరు లయన్స్ క్లబ్, శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం శ్రీనివాస కాలేజీ ప్రాంగణంలో ఉయ్యూరులో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని లయన్స్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి నూకల వెంకట సాంబశివరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం.డి. ఇస్మాయిల్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస విద్యా సంస్థల డైరెక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, పరుచూరి నీలిమ, ప్రతినిధి జక్కా గోవర్ధనరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగన్మోహనరావు, వైస్ ప్రిన్సిపల్ దేవ జయరాజ్, అధ్యాపకులు రాజేష్ జోత్స్న, సుజాత, రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల:** అమ్మ వంటి తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సబబు కాదని ఎన్జీరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు అన్నారు. పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు ఎం.పిచ్చేశ్వరరావు తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో తెలుగు తల్లి విగ్రహానికి, గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసీల స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లెలో హెచ్ఎం ఎన్.లూథర్ పాల్ అధ్యక్షతన మాతభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు వి.వెంకటేశ్వర దేవి, డి.పార్థసారథులు ఏర్పాటు చేసిన తెలుగు కవుల ఫొటోల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కార్పొరేట్ భాస్కరరావు, జె.పద్మ, కె.కుమారి, శ్రీలక్ష్మి, వెలమర్తి రవిబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ:** తెలుగుజాతి గిడుగుకి రుణపడి ఉందని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వ్యాఖ్యానించారు. మంగళవారం తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుక ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోసూరు పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు లంక రాజేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి అప్పినేడి, సహాధ్యక్షులు మడమల రాంబాబు, కార్యదర్శి లింగం ఫిలిప్, న్యాయవాదులు గరమెళ్ల ప్రభాకరరావు, కమ్మిల విజయ్‌కుమార్, జి.ధన వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** దాసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.రమణరావు తెలుగు భాష విశిష్టత తెలియజేశారు.

రైతులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బందరు ఓడరేవుకు భూములు ఇచ్చిన రైతులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ పి రాజబాబు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో బందరు ఓడరేవు నిర్మాణం కోసం 17 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించిన 49 మంది పోతేపల్లి గ్రామ రైతులకు రూ.11.07 కోట్ల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్యతో కలిసి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు ఆనందంగా ఉండే విధంగా చెల్లింపులు జరిపామన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఓడరేవు నిర్మాణంలో భాగంగా రైల్ కం రోడ్డు ఏర్పాటు కోసం 47.88 ఎకరాలు అవసరం కాగా అందులో పోతేపల్లి గ్రామ రైతులు 49 మంది 17 ఎకరాలు సంబంధించి పూర్తిస్థాయిలో కావలసిన డాక్యుమెంట్లు అందజేసినందున ఆ భూమిని సేకరించి అవార్డు పాస్ చేయడం జరిగిందన్నారు. వెంకటరామయ్య మాట్లాడుతూ పోతేపల్లి గ్రామ రైతుల త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డిఓ ఐ.కిషోర్, తహసిల్దార్ శ్రీ విద్య తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాని

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

స్థానిక జిల్లాకోర్టులో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. విజయవాడ న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్‌పై ఈ నెల 21న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అనైతికంగా దాడి, న్యాయవాది తగరం కిరణ్ బాబుపై అక్రమంగా ఎస్సి, ఎస్టి యాక్ట్ కేసు నమోదుపై రాష్ట్రంలోని అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో న్యాయవాదులపై రాష్ట్రంలో దాడులు జరుగుతున్న దష్ట్యా న్యాయవాద రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఇలాంటి దాడులు పునరావతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మట్టా వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొట్టి రఘురాం, సీనియర్ న్యాయవాదులు మాదివాడ వెంకట నరసింహారావు, నాగ శ్రీనివాసరావు ప్రభాకర్ రావు, గోవర్ధని, ప్రకాశరరావు, కృష్ణ పరమాత్మ ,జగన్, దామోదరరావు, మాజీ అధ్యక్షులు పుప్పాల శివరామకష్ణ ప్రసాద్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటికకు స్థల సేకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: గత అనేక సంవత్సరాలుగా ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ పరిధిలోని పమిడిముక్కల మండలం కృష్ణాపురం బాబూ జగజ్జీవనరావు నగర్ దళితవాడకు శ్మశానవాటికకు స్థలం లేకపోవడంతో గ్రామంలోని సర్వే నెం.65/1లోని 0.38 ఎకరాలను రైతు యార్లగడ్డ జయలక్ష్మి సేకరించి, కేటాయించటానికి కలెక్టర్‌కు ప్రతిపాదనలు సమర్పించినట్లు పమిడిముక్కల తహశీల్దారు డి.రాజ్యలక్ష్మి, ఉయ్యూరు ఆర్‌డిఓ బి.శివనారాయణరెడ్డి తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అధికారులు పంపిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-చల్లపల్లి: వక్కలగడ్డ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంపై మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం డిడి జ్యోతి రమణ పంటలో కలుపు, ఎరువులు, పురుగు మందులు వాడకం యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుత యద వేసిన పొలాలకి కలుపు నివారణ మరియు ఎరువులు అందించే క్రమంలో సూటి ఎరువుల వాడాలని సూచించారు నత్రజని ఎకరానికి 75 కిలోలు మూడు దఫాలుగా వాడాలని, భాస్వరం ఎరువులను వేరు వ్యవస్థ పెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. పొటాషియం వల్ల మొక్కకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కే. శ్రీనివాసరావు, ఎస్ శ్యామల, సర్పంచ్ వల్లూరి ఉమ, మండల వ్యవసాయాధికారిణి సాయి సింధు పాల్గొన్నారు.

1 నుంచి 'బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పెడన: వచ్చే నెల ఒకటి నుంచి నిర్వహించే 'బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని టిడిపి పెడన నియోజకవర్గ ఇంచార్జి కాగిత బుష్ణప్రసాద్ కోరారు. నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలకు శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్ ప్రతి గడపకు వెళ్లి వారి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుంది అనే వివరాలను ఫోన్ ద్వారా కానీ బాండ్ రూపంలోకానీ అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పరిశీలకుడు సాదరబోయిన ఏడుకొండలు, ఒదుగు తులసీరావు, కూనపరెడ్డి వీరబాబు, శలపాటి వీర ప్రసాద్, పోతన స్వామి, పెడన పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పాల్గొన్నారు.

దంత, నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-గన్నవరం: నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ సూచనల మేరకు కష్ణాజిల్లా గన్నవరంలో స్రవంతి హైస్కూల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కష్ణాజిల్లా జనరల్ సెక్రెటరీ చిల్లర రాజేష్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్, ఆపిల్ డెంటల్ నేతృత్వంలో మంగళవారం క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ వైస్ చైర్మన్ జి.కృష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంటి, దంత సమస్యలు అధికంగా వస్తున్నాయని వాటిని నివారించేందుకు పలు విద్యాసంస్థల్లో కంటి శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అడ్వైజర్ అజయ్‌బాబు, రూప్ నాథ్, స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణకిషోర్

ఆహారం తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఆహార పదార్థాల తయారీలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అండ్ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ షేక్ గౌస్ మొహిద్దీన్ హెచ్చరించారు. స్థానిక పట్టాభి స్వీట్స్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్వీట్లు, ఇతర పదార్థాలు తయారుచేసే కారా?నా, పిండివంటలు తనిఖీ చేసి శాంపిల్స్ తీసుకున్నారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పదార్థాలు తయారుచేసే స్థలం అపరిశుభ్రంగా ఉందని, స్వీట్లు ఎప్పుడు తయారు చేసినవో తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయడం లేదన్నారు. సేకరించిన శాంపిల్స్ పరీక్షకు పంపుతామన్నారు. జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ సీహెచ్ గోపాలకష్ణ, సిబ్బంది తనిఖీలో పాల్గొన్నారు.



ఆ కార్యాలయానికి దారేది..?



ఇసుకతో మూసుకుపోయిన రహదారి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో నిత్యం ప్రతి గ్రామం నుండి ఏదో ఒక చిన్న అవసరంపై ఆ కార్యాలయానికి రైతులు వస్తూనే ఉంటారు. కానీ ఆ కార్యాలయానికి ఒక బోర్డు కానీ ఒక దారి కానీ లేకపోవడం ఇక్కడ చూస్తున్నాం. రైతులు గ్రామాల నుండి వస్తే ఆ కార్యాలయం ఎక్కడ.? అని వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. అదే మండల వ్యాప్తంగా ఉన్న భూముల హద్దులు నిర్ణయించే సర్వే శాఖ కార్యాలయం. అంతటి ప్రాధాన్యత కలిగిన కార్యాలయానికి దారి లేకుండా ఉండటం శోచనీయం. ఆ కార్యాలయంలో ఇంతకుముందు ఒకరిద్దరు మాత్రమే ఉండేవారు. కానీ ఈ ప్రస్తుత ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక సర్వేయరును నియమించగా, అందరూ ఆ పేరు లేని భవనంలోని కూర్చోవలసి ఉంది. పేరు లేకపోయినా అడిగి వెళ్లొచ్చు కానీ దానికి ముందు అడ్డగోలుగా తరలించే ఇసుకను తెచ్చి ఆ కార్యాలయానికి అడ్డుగా పోయిస్తుంటారురెవెన్యూ అధికారులు. దీనితో సదరు కార్యాలయాన్ని దారి లేకుండా మూసుకుపోయింది. ఇప్పటికైనా ఆ ఇసుకను తొలగించి, సర్వేయర్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుకొండ పద్మావతి, రామ నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా కుమార్తె, అల్లుడు పసుమర్తి వెంకటరమణ కుమారి, వెంకటేశ్వరరావు మంగళవారం తిరువూరులోని లయన్స్ భవనం వద్ద వికలాంగులకు దుప్పట్ల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాగుబండి శ్యామ్ సుందర్‌రావు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, గంజా కష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్ సిఇలో నేషనల్ స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, త్రో బాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ మన దేశానికి హాకీరంగంలో ఎంతో పేరు సంపాదించారన్నారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి క్రీడల్లో మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ ఎం.దుర్గారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : న్యాయవాదిపై అక్రమంగా బనాయించిన ఎట్రాసిటీ కేసును ఎత్తి వేయాలని తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులను బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు బహిష్కరించారు. విజయవాడలో న్యాయవాది తగరం కిరణ్‌బాబుపై వీరవల్లి పోలీసుస్టేషనులో ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కింద అక్రమ కేసు బనాయించటం దుర్మార్గమైన చర్య అని న్యాయవాదులు నినదించారు.

పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో విజయం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పట్టుదల,ఆత్మ విశ్వాసంతో కృషి చేస్తే సివిల్స్‌లో సులభంగా విజయం సాధించవచ్చని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిద్ధార్ధ కౌశల్ అన్నారు. కానూరులోని నారాయణ ఐఎఎస్ అకాడెమీలో మంగళవారం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు విద్యార్థులు సివిల్స్ అంటే భయపడేవారు అన్నారు. నేడు గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సివిల్స్‌లో చక్కగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఎం.బి. కష్ణ, ప్రిన్సిపాల్ కె. శ్రీకాంత్ రెడ్డి, ఏ జీ ఎం నాగయ్య, ఉపాద్యాయులు. పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : హెచ్ ఐవి నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. కష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో వాసవి మహిళా మండలి సభ్యులు మంగళవారం కంచికచర్లలో పలు ప్రాంతాల్లో హెచ్ఐవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, హెచ్.ఐవి సోకిన వారికి దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రక్త నమూనాలు సేకరించి హెచ్ ఐవీ పరీక్షలు నిర్వహించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థనగర్‌లోని లిటిల్ బ్రైన్స్ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తెలుగు పాటలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడారు.

గంపలగూడెం : మండలంలోని సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం సంయుక్తంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ఎం.శాసనం రాజు తెలిపారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిడుగు ప్రత్యేకతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు , ర్యాలీ చేపట్టారు. ఎంపిడిఒ వైపి.రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో వీటి గుర్రం గోపాలరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో తెలుగు భాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో మంగళవారం గిడుగు రామమూర్తి పంతులు 160వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్ర పటానికి గ్రంథాలయాధికారి రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెనుగంచిప్రోలు : స్థానిక కె.వి.ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. జానపద గేయాలు ఆకట్టుకోగా తెలుగు తల్లి వేషధారణలో కే విష్ణు ప్రియ రుద్రమదేవిగా ఎస్.భవాని ఆకర్షణగా నిలిచారు. వివిధ పొడుపు కథలు పాటలను విద్యార్థులు ఆకట్టు కునేలా వినిపించారు. తదుపరి తెలుగు ఉపాధ్యాయులు జూపూడి ప్రభుదాస్, బాణావతి రాములు నాయక్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు

తిరువూరు : తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో తెలుగు భాషా ఔన్నత్యంపై విద్యార్థులకు వ్యాసరచన, పెద్దలకు కవితల పోటీలు నిర్వహించారు. అనంతరం తెలుగు రచయిత తోట ఉమా మహేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సెమినార్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞానకేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు, రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు ముంగా జయ రాజు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.

మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి, శీలం ఉమామహేశ్వర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వినుకొల్లు సత్యనారాయణ బహుమతులను అందజేశారు. పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయులు టి.సీతారామ రెడ్డిని సన్మానించారు.

నందిగామ : కెవిఆర్ కళాశాలలో తెలుగు భాష ఆవశ్యకత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు సంబంధించిన విజేతలకు ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ పి రాయప్ప అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు మాతభాష ప్రాధాన్యం పై వివిధ రూపకాలను ప్రదర్శించారు. వేదికపై జాతీయ క్రీడా దినోత్సవం కూడా నిర్వహించారు. కళాకారుల కార్యాలయంలో రంగం ప్రజా సంస్కతిక వేదిక బళ్లారి రాఘవ కళా సమితి సంయుక్త నిర్వహణలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. సెప్టెంబరు 9,10 తేదీలలో కర్నూల్ లో జరగనున్న రంగం ప్రథమ రాష్ట్ర మహాసభల కోసం తయారు చేయబడిన పోస్టర్ గోపాలకష్ణ సాయి నానయ్య లు కళాకారులంతా కలిసి ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ విద్యాంజలి హైస్కూల్‌లో తెలుగు భాషపై విద్యార్థులకు వ్యాసరచన, కవితలు, చిట్టికథలు మొదలైన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో వెన్నెల యూ ట్యూబ్ నిర్వాహకులు, తెలుగు పండితులు జూపూడి రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తెలుగు పద్యం, పా, కవితలు, కథనంవంటివి ప్రదర్శించారు.

ఇబ్రహీంపట్నం : జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండపల్లిలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయం (బాలురు)లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ కాటేపల్లి రామ్మోహన్రావు, డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మహాభాష, డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ మామిడి శీతారామారావు జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థిని ఎస్ఎస్ శ్రావ్య ప్రదర్శించిన నిత్య ప్రదర్శన అతిథులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.సర్దార్ సాహెబ్ జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు, జెవివి ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మలత అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డి విచ్చేశారు. విద్యార్థినులు భువనవిజయం రూపకం, ఇతర నత్యరీతులు, తెలుగు భాషా పద్యాలు, కళారూపాలు ప్రదర్శించారు.



పెనుగంచి ప్రోలులో తెలుగు తల్లి వేసధారణలో విద్యార్థిని



ఇబ్రహీంపట్నంలో...



నందిగామలో...



జగ్గయ్యపేటలో...



గంపలగూడెంలో...



వన్‌టౌన్‌లో...



విజయవాడ సిద్ధార్థ లిటిల్ బ్రైన్స్ స్కూల్లో...



తిరువూరులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వియవాడలోని చిత్తరంజన్ గ్రంథాలయంలో

మునేరు ఆయకట్టు రైతులకు ఆందోళన చెందొద్దు

సామినేని

ప్రజాశక్తి - వత్సవాయి : మునేటి ఆయకట్టు రైతులు సాగునీటి విషయంలో ఎటువంటి ఆందోళన చెందవద్దు అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం నందు ఇరిగేషన్ అధికారులతో కలిసి మునేటి ఆనకట్టు మరమ్మత్తు పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మునేరు విషయంపై సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి 1.80 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవి శంకర్,ఎంపీపీ కొలుసు రమాదేవి,గ్రామ సర్పంచ్ లాజర్ పాల్గొన్నారు.



మునేరు వద్ద పరిశీలిస్తున్న సామినేని

క్రమశిక్షణకు క్రీడలు దోహదం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

క్రీడలు శారీరక, మానసిక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి ఏడాది జరుపుకుంటున్నామన్నారు. క్రీడలు లీడర్షిప్ క్వాలిటీ పెంపొందిస్తాయని అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు శారీరక మానసిక దఢత్వంతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని కలిగిస్తాయని, తద్వారా జీవితంలో ఏదైనా సాధించగలరన్నారు. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించి, ఆటలు ఆడాలని ఆలోచన కలిగించి, ఆరోగ్యకర వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టబోతున్నదని కలెక్టర్ అన్నారు. క్రీడలకు సముచిత స్థానం ఇవ్వాలని, వచ్చే ఏడాది ఇదే రోజు మరింత మంది క్రీడాకారులను సత్కరించే అవకాశం రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, డిఎస్‌డిఓ ఝాన్సీ, కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ తోట అజయ్, డీఈవో తాహెరా సుల్తానా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం-రూరల్:** కృష్ణా విశ్వవిద్యాలయ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్1, 2 ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్రీడలను ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా క్రీడల వల్ల ఒకరికొకరు స్నేహభావం ఓటమి అంటే భయం లేకపోవడం ఏర్పడుతుందని తద్వారా జీవితంలో ముందుకు సాగవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫీస్ కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవ నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పర్చూరి గోపి, కవిత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి సబ్‌జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐదు వేల మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పాల్గొని వంద అడుగుల జాతీయ జెండాను ఎగురు వేయడంతో పాటు క్రీడా జ్యోతి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించిన క్రీడల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, శ్రీరామ వెల్ఫేర్ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు, ఎంపిపి తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోసూరి పూర్ణచంద్రరావు, గరికపాటి మారుతి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మత్తి హరగోపాల్ పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ రాజాబాబు



కృష్ణా విశ్వవిద్యాలయంలో...


అవనిగడ్డలో బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

బుద్ధిజంలో ప్రశాంత్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన 40 వ స్నాతకోత్సవంలో హనుమాన్ జంక్షన్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు శ్రీదేవి దంపతుల కుమారుడు ప్రశాంత్ తాడి బుద్ధిజంలో పి హెచ్ డి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల కులపతి జస్టిస్ అబ్దుల్ నజీర్ గారి సమక్షంలో ఉపకులపతి పి.రాజశేఖర్ గారి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పట్టాస్వీకరించారు. డాక్టర్ జాగర్లమూడి సీతారామమ్మ గారి పర్యవేక్షణలో 2019లో పిహెచ్‌డి పూర్తి చేశారు. మంగళవారం జరిగిన స్నాతకోత్సవంలో పట్టా తీసుకున్న సందర్భంగా డాక్టర్ తాడి ప్రశాంత్ ని పలువురు అభినందించారు.



అదృశ్యమైన బాలుడిని గుర్తించిన పోలీసులు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలోని బుద్ధవరం రోడ్ లో నివాసం ఉండే మహమ్మద్ షారుక్ మంగళవారం ఉదయం ఇంటి నుండి బయటకు వచ్చి తిరిగి రాలేదు.దీనితో కంగారుపడ్డ తల్లి చుట్టుపక్కల వెతకడంతో పాటు బంధువులు, స్నేహితులు వద్ద ఆచూకీ కోసం ప్రయత్నించింది.ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో కంగారుపడ్డ తల్లి గన్నవరం పోలీసులను ఆశ్రయించింది.తన కొడుకు ఆచూకీ కనుగొనాలని సీఐ కనకారావుని వేడుకొంది. తల్లి ఆవేదనతో ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన సీఐ కనకారావు వెంటనే విద్యార్థి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈక్రమంలో విద్యార్థి గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలం సమీపంలో ఉండడం గమనించిన సీఐ కనకారావు వెంటనే విద్యార్థిని పట్టుకొని తల్లికి అప్పగించారు.కేవలం మూడు గంటల్లో తప్పిపోయిన తన కొడుకుని తిరిగి అప్పగించడంతో సీఐ కనకారావుకి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యులే కీలకం

ప్రజాశక్తి-ఉయ్యూరు: గ్రామీణ ప్రాంతాల్లో సత్వర చికిత్స అందించేందుకు గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఎన్.ఆర్.ఐ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ రాకేష్ అన్నారు. మంగళవారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహార నియమాల అసమతుల్యత వల్ల ఎక్కువ మందిలో మధుమేహం బిపి సర్వసాధారణమైపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు పమిడిముక్కల ఉయ్యూరు మండలాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ నాయకులు తమ్మన ఉమామహేశ్వరరావు, నెల్లి రాంబాబు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, ఎన్ మల్లేశ్వరరావు, ఎన్ నిరంజని, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పోచిగానిలంక రోడ్డుకు మోక్షమెప్పుడో..?

ప్రజాశక్తి-మోపిదేవి: నిత్యం రద్దీగా ఉంటూ వ్యవసాయ కూలీలు రైతులు పండించిన కూరగాయలను మార్కెట్కు తరలించడం వచ్చి పోయే వాహనాలతో కళకళలాడే గ్రామీణ రహదారులు అభివద్ధికి నోచుకోక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మోపిదేవి మండల పరిధిలోని నాగాయి తిప్ప నుండి పోచిగాని లంక వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో.. అని ప్రజలు దీనంగా ఎదురుచూస్తున్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏఐఐబి నిధులు 117 లక్షలు మంజూరు చేయగా 2019 జనవరి 29వ తేదీన నాటి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ శంకుస్థాపన చేశారు. 2019 సంవత్సరం నుండి పనులు నత్తనడకన కొనసాగాయి. రహదారి నిర్మాణంలో భాగంగా రహదారి వెంబడి ఉన్న కల్వర్టుల స్థానంలో వంతెనలు నిర్మించేందుకు అంచనాలు వేయడం జరిగింది. చల్లపల్లి -మోపిదేవి ఆర్ అండ్ బి రహదారి నాగాయి తిప్ప నుండి పోచిగానిలంక కష్ణ కరకట్ట వరకు 665 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది .మూడు సంవత్సరాల క్రితం వెట్ మిక్సింగ్ పనులు చేపట్టి కాంట్రాక్టర్ చేతులు దులిపేసుకోవడం జరిగింది. దీంతో నాలుగు సంవత్సరాలుగా ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంపిపి సురేష్

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెదపారుపూడి: ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి గోగం సురేష్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాలను వెలుగులోకి తీసే పత్రిక ప్రజాశక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాడు మాజీ ఎంపిపి నామ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఎస్వి రమణరావు, సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె మెహరున్నీసా బేగం, టైపిస్ట్ కొలుసు ఏసుబాబు, దుంగ రాజకుమార్, దుంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీపై నిజం చెప్పే ధైర్యం ఉందా : మండలి



ప్రజాశక్తి-అవనిగడ్డ

శ్రీకాకుళంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలకు అనుమతి ఉందని చెప్పే ధైర్యం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు ఉందా అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశ్నించారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ వద్ద నిరాహార దీక్షకు బయలుదేరిన బుద్ధప్రసాద్‌ను మంగళవారం పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని దోపిడీ దుర్మార్గాలకు కేంద్రంగా ఎమ్మెల్యే మార్చారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఏకైక తాగునీటి వనరుగా ఉన్న శ్రీకాకుళంలో కేవలం నాలుగు ఎకరాలకు అనుమతి పొంది 40 ఎకరాల్లో ఇసుక దోపిడీ చేశారన్నారు. ఇసుక తవ్వకాలు ఆపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తవ్వుతున్న ఫోటోలతో స్పందనలో ఫిర్యాదు చేసినా జిల్లా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇసుక తవ్వకాల వల్ల మత్స్యకారులకు, భూగర్భ జల వనరులకు, తాగునీటి వనరులకు నష్టం కలుగుతుందన్నారు. భారీ తవ్వకాలతో నదీ ప్రవాహం వేగంలో మార్పులు వచ్చి ఎడ్లలంక ఎదురు మొండి దీవులు మునుపెన్నడూ లేని విధంగా కోతకు గురవుతున్నాయన్నారు.



టిడిపి అభివృద్ధికి పనిచేయాలి : బోడె

ప్రజాశక్తి-ఉయ్యూరు: వైసీపీ అసమర్థ, అవినీతి, అరాచక పాలన పట్ల ప్రజలు విసుగెత్తి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నది ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో స్పష్టమైందని టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్ అన్నారు. మండల పరిధి గండిగుంట 10వ వార్డుకు జరిగిన ఉపఎన్నికలో పూర్తి మద్దతుతో 31. ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన వీరంకి పాండురంగారావును పెనమలూరు కార్యాలయంలో మంగళవారం సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగాఆ వైసీపీ పాలనపై వ్యతిరేకతను ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో వ్యక్తపరిచారని, గండిగుంటలో వీరంకి పాండురంగారావు విజయం గ్రామ ప్రజల వైఖరి తెలియపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి శంకరబాబు, అనుమోలు ప్రభాకరరావు, గోపి, మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, జంపాన గుర్నాధరావు, కొండాప్రవీణ్, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇష్టంగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు

పంచాయతీ కార్యదర్శుల శిక్షణలో హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రభుత్వం అప్పగించిన పనులను ఇష్టంగా చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. నగరంలోని జెడ్పి కన్వెన్షన్ హాలులో పంచాయతీ కార్యదర్శుల ఆరు రోజుల పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సంప్రదించినప్పుడు వారి విన్నపాలను ఓపిగ్గా విని సహాయం చేయాలన్నారు. విధి నిర్వహణలో వచ్చే ఒత్తిడిని తట్టుకునేందుకు ధ్యానం చేయాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అప్పగించే పనులను తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న స్వచ్ఛ సంకల్పం, స్వచ్ఛభారత్ మిషన్, జగనన్న పల్లె వెలుగు తదితర అన్ని పథకాలలో భాగస్వాములై మంచి ఫలితాలు సాధించి మన్ననలు పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మేధస్సుకు పదును పెట్టి సామర్థ్యం పెంచుకోవాలన్నారు. శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టము, ప్రవర్తన నియమావళి, జిల్లా కార్యాలయ మ్యానువల్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వాటిని సాధించేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో జ్యోతిబసు, జిల్లా పంచాయతీ అధికారి ఎస్వి నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


శిక్షణను ప్రారంభించి మాట్లాడుతున్న హారిక

సిపిఎం సమరభేరిని విజయవంతం చేయండి

ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ



మీడియాతో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - నందిగామ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 25 నుండి చేపట్టిన సమరభేరి ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం నందిగామ మండల కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమరభేరి కార్యక్రమాలు సెప్టెంబర్ 4వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. సెప్టెంబర్ 1 నుండి జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల ముందు ధర్నాలు జరుగుతాయన్నారు. 4న మండల కార్యాలయాల వద్ద నిరసనలు, విద్యుత్ బిల్లుల దహనం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించకుండా జీఎస్టీ పేరుతో బియ్యం విద్యుత్ చార్జీలపై అదనపు భారాలు పెంచుతుందన్నారు. వ్యవసాయ బోర్లకు మోటార్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి గుడ్డిగా బలపరుస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల వద్దని, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు, విధులపై అవగాహన అవసరం

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : చట్టాలు, విధులపై పంచాయతీ కార్యదర్శులకు పూర్తి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు భూమిపై యాజమాన్యం హక్కులను అందించడానికి ప్రవేశపెట్టిన స్వామిత్వ సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుణదలలో గల సోషల్ సర్వీస్ సెంటర్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ కార్యదర్శులకు మూడు వారాల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ డిల్లీరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా పంచాయతీ అధికారి జె.సునీత మాట్లాడుతూ జిల్లాలోని 16 మండాలాలలో 289 పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలు, విధులపై పూర్తి అవగాహన కల్పించేందుకు కార్యదర్శులకు మొదటి దశలో 98 మందికి, రెండో దశలో 96 మందికి, మూడు దశలో 95 మంది కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ కె.వర ప్రసాద్, విజయవాడ రూరల్ యంపిడివో శేషగిరి, డిఎల్‌పివో శ్రీనివాస్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో డిపిఒ జె.సునీత

మొదటిపేజీ తరువాయి

క్రీడల్లో వ్యాయామ ఉపాధ్యాయులే కీలకం

చెప్పారు. అక్టోబర్ 2 నుండి 38 రోజులపాటు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ సివి రేణుక, డివైఇఒ కె.వి.ఎన్. కుమార్, శాప్ జిల్లా సిఇవో యు. శ్రీనివాసరావు, ఐడిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ వేణుగోప్పాల రాజు, ఎపి స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శేజర్‌రెడ్డి, చీఫ్ కోచ్ అజీజ్ పాల్గొన్నారు.

తెలుగు భాషకు వన్నెతెచ్చిన గిడుగు : సత్యవతి

వ్యతిరేకంగా కూడా గిడుగు పోరాడారని కొనియాడారు. ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు మాట్లాడుతూ గిడుగు గొప్ప సంఘ సంస్కర్త కూడా అని అన్నారు. తెలుగు వాడుక భాషగా రూపాంతరం చెందిన తర్వాతే చదువుకునే వారి సంఖ్య పెరిగింది. ఈ మార్పులో గిడుగు కృషి చాలా ముఖ్యమైనదని అన్నారు. తెలుగు ఎంతో అందమైన భాష అన్నారు. తెలుగులో ఉన్నన్ని మాండలికాలు మరే భాషలోనూ లేవన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలందరూ మాట్లాడే మాతృభాషలను తుంగలోకి తొక్కి ఇంగ్లీషు భాష కోసం వెంపర్లాడటం తగదని అన్నారు. ఎంబివికె బాధ్యులు కె.ఉషారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక బాధ్యులు గుండు నారాయణ, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ, గోళ్ల నారాయణరావు, సాంబిరెడ్డి, కె.స్వరూపరాణి, టి.క్రాంతి, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ సభ్యులు సునీల్, స్ఫూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్

నిర్వహిస్తోందని అన్నారు. గిడుగు తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా చెప్పవచ్చని అన్నారు. కలెక్టరేట్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు నిర్వహించిన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, డిఇవో సివి రేణుక, పాఠశాల తనిఖీ అధికారి కంభ రవికుమార్, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

జడ్‌పి చైర్‌పర్సన్ హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విత్తనం నుండి విక్రయం వరకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిసత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు, వివిధ అంశాలపై ఉమ్మడి కష్ణాజిల్లా పరిధిలోని జడ్పిటిసిలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, రైతు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, మరింత విస్తత అవగాహన కల్పించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. తొలుత జరిగిన గ్రామీణాభివద్ధి అంశంపై 2వ స్థాయి సంఘ సమావేశంలో గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి పరిశ్రమలు నీటి యాజమాన్యం అంశాలపై సమీక్షించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద కృష్ణాజిల్లాలో 89,824 గృహాలు మంజూరు కాగా, అందులో 19,142 పూర్తయినట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 83,485 గహాలు మంజూరు కాగా, 14,275 గహాలు పూర్తయినట్లు తెలిపారు. గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా రూ.2 లక్షల వరకు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. కేసరపల్లి జగనన్న లేఔట్‌లో అప్రోచ్ రహదారి సరిగ్గా లేనందున ఇళ్లు నిర్మించుకునే పరిస్థితి లేదని అధికారులు తెలిపారు. కాల్వ గట్టు ప్రక్కన రూ.3 కోట్లతో రహదారి నిర్మించేందుకు పనులు ప్రారంభించాలన్నారు. జాబ్‌మేళాలు ఎక్కువగా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. ముద్ర రుణాలు ఎక్కువ మంది పొందేలా చూడాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్, డ్రైన్ల క్లీనింగ్, దోమల నివారణ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగంలోకి తేవాలన్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతులకు సకల సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్బికేలు ఏర్పాటు చేశారని అన్నారు. వీటి ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించాలన్నారు. సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందలేదని రైతులు ప్రజాప్రతినిదుల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సంబంధించి గత ఏడాది రైతుల సమస్యలు పునరావతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్బికేలలో 50 శాతం గోన సంచులు ముందస్తుగా అందుబాటులో ఉంచుటకు చర్యలు తీసుకుంటున్నామని, ఆర్బికేల వద్ద మిల్లుల వద్ద తేమ శాతంలో తేడాలు వస్తే రైతుల నష్టపోకుండా ఈ ఏడాది మొబైల్ టెక్నికల్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఎక్కడైనా తేమ శాతం లో తేడాలు వచ్చినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే మొబైల్ టీములు తేమ శాతం నిర్ధారిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఆయా స్థాయి సంఘాల్లో జడ్పిటిసి సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హారిక



ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పమిడిముక్కల: లంకపల్లి ఇసుక క్వారీలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నారని జేపీ కాంట్రాక్ట్ పూర్తయినప్పటికీ తరలిస్తున్నారని, బిల్లులు లేకుండా లారీలు తిరుగుతున్నాయని పమిడిముక్కల టిడిపినాయకులు ఎస్సై కి ఫిర్యాదు చేశారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని మండల తాసిల్దార్ రాజ్యలక్ష్మి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. వైసిపి నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, భూగర్భ జలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, దీని నివారణ చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉద్యమం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, గంట సురేష్, సుబ్రహ్మణ్యం, తోడేటి ముత్తయ్య, కుమ్మర రామారావు, లింగమనేని రామారావు పాల్గొన్నారు.

పెదపట్నంలో 'మహాశక్తి'

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం పెదపట్నం గ్రామ పంచాయతీ లో సోమవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు లంకి శెట్టి నీరజ, మాజీ సర్పంచ్ గడిదేసి సంధ్య, మాజీ ఎంపీటీసీ అరుణకుమారి, తెలుగు మహిళ నారగానీ వాణి, మోదుగు ముడి పద్మ, లతీఫున్నిషలు, శ్రీదేవి, ముంతాజ్, కోక్కిలిగడ్డ ధనలక్ష్మి లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వివరిస్తూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం ప్రతి ఇంటికి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కుంచే నాని, క్లస్టర్ ఇంచార్జ్ లంకే శేష గిరి, తెలుగు రైతు అధ్యక్షుడు గొపు సత్యనారాయణ, మీనవల్లి నాగేశ్వర రావు, చెబోయిన సత్యనారాయణ, గడిదేసి రవి,గుడిపాటి జయరాజు పాల్గొన్నారు.

మొదటి విడతలో ఐదు లక్షల గృహాలు పూర్తి

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ షా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల వైయస్సార్ జగనన్న గహాల నిర్మాణం పూర్తయిందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ షా తెలిపారు. మరో పది రోజుల్లో గృహాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్న క్రమంలో అన్ని లేఔట్లలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని జీ కన్వెన్షన్ హాలులో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పురోగతిపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ షా మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా 30.60 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఇందులో మొదటి విడతలో ఐదు లక్షల గహాలను నిర్మించడం గొప్ప విషయం అన్నారు. కృష్ణాజిల్లాలో 22 వేల గృహాలు పూర్తయ్యినట్లు చెప్పారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మేకవానిపాలెంలో చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం కోసం రూ.12 వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం కోసం కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ప్రతి ఇంటికి నిర్ణయించిన రంగులను తప్పనిసరిగా వేయించాలన్నారు. వచ్చే ఐదు నెలల్లో మరో ఐదు లక్షల గృహాల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో కృష్ణాజిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీ షా

సమరభేరిని జయప్రదం చేయండి : సిపిఎం



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఈ నెల 30 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం చేపట్టిన సమరభేరీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో మంగళవారం మండల కమిటీ సభ్యుల, శాఖ కార్యదర్శుల సమావేశం మహమ్మద్ కరిముల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ నాలుగో తేదీ మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారం చేపట్టి అనంతరం నిత్యవసర వస్తువులు హద్దు అదుపు లేకుండా ఆకాశం అంటుతున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి ప్రజలు ధరల కోరల్లో చిక్కుకు పోయారని ఆందోళన వ్యక్తం చేశారు దేశంలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మోడీ భజన తప్ప ప్రజల క్షేమాలు అవసరంలేదని మండి పడ్డారు. అందుకే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు 30న ప్రచారం సంతకాల సేకరణ, సెప్టెంబర్ ఒకటో తేదీ గ్రామ వార్డు సచివాలయాలలో విజ్ఞాపన పత్రాలు సమర్పణ, మూడో తేదీ నిరుద్యోగ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని తెలిపారు దేశంలో నిరుద్యోగం పెరిగిందని, పెరిగిన ధరలు తగ్గించాలని, పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు సిహెచ్ గంగ భవాని, దేవు రామలక్ష్మి అవనిగడ్డ సాంబశివరావు, శాఖా కార్యదర్శులు కలపాల దావీదు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, గోళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత సమరభేరి గోడపత్రికలను నేతలు ఆవిష్కరించారు.

తెలుగు సాహిత్యంలో సుబ్బారావుకు డాక్టరేట్

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక వియస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మూసునూరు మండలం సూరేపల్లి గ్రామ వాసులు కంకట చిన వెంకయ్య, లక్ష్మీకాంత గార్ల కుమారుడు కంకట సుబ్బారావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగంలో డా. గుమ్మా సాంబశివరావు పర్యవేక్షణలో "కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ కథాసాహిత్యం-పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి డాక్టరేట్ డిగ్రీని విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా 29న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన వార్షికోత్సవంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ వేదికపై డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేశారు. సామాన్య వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదుగుచూ డాక్టరేట్ సాధించినందుకు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు.



తిరుపతమ్మ ఆలయానికి విరాళాలు

ప్రజాశక్తి-గన్నవరం: శ్రావణమాసం సందర్భంగా తిరుపతమ్మ ఆలయానికి యాత్రికులు బూరి విరాళాలు అందజేశారని ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ రావు మంగళవారం తెలిపారు. కాసరనేని సాయి సాత్విక రూ.10 వేలు, నర్రా శ్రీనివాసరావు పద్మ దంపతుల యూఎస్ఏ రూ.10 వేలు, దనేకుల చంద్రిక యనమలకుదురు రూ.15 వేలు, వల్లభనేని తేజస్వి రమ్యకష్ణ దంపతులు యూఎస్ఏ రూ.10 వేలు సమర్పించారని వివరించారు.

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల లార్వా నిర్మూలనకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయంతి శివారు రామనగరం, చల్లపల్లిలో బైపాస్ రోడ్డు, నారాయణరావు నగర్ ప్రాంతాల్లోని డ్రైనేజీల్లో సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు గంబూసియా చేపలను వదిలారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, ఏఎంఓ సువర్ణరాజు, సుధాకర్, రాజిబాబు, వేముల శ్రీను పాల్గొన్నారు. లక్ష్మీపురం పంచాయతీ ఈఓ ఆకుల సాంబశివరావు, లక్ష్మీపురం సెక్టార్ హెల్త్ సూపర్ వైజర్ తోట సుధాకర్ పాల్గొన్నారు.

గంగానమ్మతల్లి ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామం శివారులోని గంగానమ్మతల్లి ఆలయంలో హుండీపగలగొట్టి నగదు దొంగిలించిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ప్రతి సంవత్సరం నిర్వహించినట్లే ఆదివారం గంగానమ్మతల్లి జాతర వైభవంగా నిర్వహించి అదే రోజు రాత్రి 3 వేల మందికి పైగా భక్తులకు అన్నసమారాధన నిర్వహించామని , అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు తమ కానుకలను, మెక్కుబడులను హుండీలో వేస్తారని పేర్కొన్నారు.సోమవారం ఉదయం 9 గంటల వరకూ ఆలయ ఆవరణలోనే ఉండి పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని, మంగళవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తుల సమక్షంలో హుండీ తెరుద్దామనే తీర్మానం మేరకు గుడి తలుపులు మూసివేశామన్నారు.మంగళవారం ఉదయం ఆలయం చుట్టుప్రక్కల వారు ఆలయం తలుపులు తీసి ఉన్నాయనే సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లగా హుండీ పగలగొట్టి అందులోని నగదు చోరీకి గురైందని గుర్తించామని ఫిర్యాదు చేశారు. సుమారు 60 వేలకు పైగా నగదు చోరీకి గురైనట్లు ఆలయకమిటీ సభ్యులు పొట్లూరి బెనర్జీ, యనమదల రంగారావు, బండారు కష్ణారావు,నీలపు రమణ తెలిపారు.హిందూ దేవాలయాలపై దాడిచేసి హుండీ పగలగొటి చోరీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆలయకమిటీ ఫిర్యాదు మేరకు హనుమాన్ జంక్షన్ ఎస్సై ఏడీఎల్ జనార్ధన్, తిరుమలరావు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంను రప్పించి ఆలయ పరిసరాలను పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైలు తెలిపారు.



నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని మునుకుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన బడి నాడు-నేడు పథకంలో భాగంగా జరుగుతున్న అభివద్ధి పనులను ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అయన ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. రూ.84ల క్షలతో చేపట్టిన పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులన్నింటినీ పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సి రెడ్డి, జడ్పిటిసి వై రామచంద్రారెడ్డి, సర్పంచ్ సిరికొండ కుమారి, ఎంపీటీసీ వెంకటకష్ణ, పిఎసిఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి పాల్గొన్నారు.

జ్యూయలరీ షాపింగ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అభరణాల పరిశ్రమలో వద్ధిని సాధించేందుకు మొదటిసారిగా ఇండియా జ్యువలరీ షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించినట్లు అపెక్స్ ట్రేడ్ బాడీ అల్ ఇండియా జెమ్ అండ్ జ్యువలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జీజెసి) కన్వీనర్ మనోజ్ తెలిపారు. ఎం.జీ.రోడ్డు లోని హోటల్ వివంతలో జ్యువలరీ ఫెస్టివల్ కి సంబందించిన పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 300 నగరాలలో అక్టోబర్ 12 నుండి నవంబర్ 17 వరకు జ్యువలరీ ఫెస్టివల్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ అశోక్ జైన్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి, విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "నేషనల్ జనరల్ అవేర్నెస్ క్విజ్ పోటీలు - యు జీనియస్" విజయవాడ జోన్‌లోని స్టెల్లా మారిస్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 450 పాఠశాలల నుంచి 1200 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. విజేతలను భారతదేశం నలుమూలల నుండి గెలిచిన జట్లతో పాటు ముంబైలోని యూబీఐ యొక్క సెంట్రల్ ఆఫీస్‌లో నిర్వహించే ఫైనల్ రౌండ్‌కు పంపనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐడీ అడిషినల్ ఎస్పీ కె.జి.వి.సరిత హాజరయ్యారు. విద్య జీవితంలో ఎంత ప్రాముఖ్యత కలిగి ఉంటుందో, సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను ఉపయోగించుకునే సురక్షితమైన మార్గాలు, పిల్లల రక్షణ, మొదలైన అంశాలపై ఆమె మంచి సందేశాన్నిచ్చారు. అనంతరం జోనల్ మేనేజర్ నవనీత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్స్ ఎ.శారద మూర్తి, పి.వి.జె.ఎన్.మూర్తి, మురళి పార్థసారధి, రీజినల్ హెడ్ ఎం.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే

ప్రజాశక్తి కంచికచర్ల : నందిగామ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎ.రవీంద్రరావు మంగళవారం కంచికచర్ల మం డలం పరిటాల, కీసర, కంచికచర్లలో ఓటర్లు లిస్ట్‌ను పరిశీలించారు. ఆయా పోలింగ్ స్టేషన్ లో పరిధిలో మరణ ఓటర్ల తొలింగిపుకు సం బంధించి ఫార్మ్ ను వెరిఫికేషన్ చేసి వారి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల తహసీల్దార్ శంకర్ బాబు డీటీ షేక్‌నాగులుమీరా సిబ్బంది పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో రూ.కోటి డిఎంఎఫ్ నిధులతో పోలంపల్లి గ్రామం నుండి రాష్ట్ర సరిహద్దు వరకు 1.5కి.మీ వరకు తారు రోడ్డు నిర్మాణపనులను ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు.

క్రీడాపోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : ఎ.కొండూరు మండలం, పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరుగు పందెం, కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సిపిఎం కార్పొరేటర్ సత్యబాబుపై

విమర్శలు మాని అభివృద్ధిపై చర్చకు రండి

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ, కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ అభివద్ధికి సిపిఎం ద్వారా గెలిచిన కార్పొరేటర్ బోయ సత్యబాబు పట్ల స్థానిక శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం విరమించి, ఇప్పటివరకు జరిగిన అభివద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28వ తేదీ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు 50వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా స్థానిక సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డివిజన్ సమస్యల కన్నా దేశ సమస్యల కోసం మాట్లాడుతుంటాడని విమర్శలు చేసిన సందర్భంగా మంగళవారం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు కషి ద్వారా డివిజన్ అభివద్ధి పనులు ఏమి పూర్తి చేశారో బహిరంగంగా చర్చించడానికి సిపిఎం పక్షంగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ బోయ సత్యబాబు మాట్లాడుతూ డివిజన్ ప్రజలతో ప్రతినిత్యం సంబంధాలు కలిగి, నగరపాలక సంస్థ అధికారులతో ప్రతినిత్యం చర్చిస్తూ రిటైనింగ్ వాల్స్, రోడ్లు ,మెట్లు ,ర్యాంపులు, కల్వర్టులు నిర్మాణం చేపట్టడం, మంచినీటి సమస్యలు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు పూర్తి చేయడం, కరెంటు ట్రాన్స్‌ఫార్మల సమస్యలు అధికారులు చేత పరిష్కారం చేయిస్తూ, లైట్లు ,వాటర్ సమస్య ,డ్రైనేజీ సమస్య ఏర్పడకుండా ప్రతినిత్యం కషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గాదే ఆదిలక్ష్మి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

మైలవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని సచివాలయం 3 పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హరికృష్ణ వర్ధంతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తనయుడు, చైతన్య రథసారథి నందమూరి హరికష్ణ వర్ధంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, తదితరులు నివాళులర్పించారు.

ఇసుకాసురుల ఆగడాలు అరికట్టాలని ఆందోళనలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గని ఆత్కూరు ఇసుక రీచ్ పరిశీలనకు వెళ్తున్న టిడిపి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలను పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఇసుక సత్యాగ్రహం పేరుతో సోమవారం విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితర దేశం నేతలు మండలంలోని గని ఆత్కూరు ఇసుక రీచ్ పరిశీలనకు వెళ్తున్నారు. ముందుగానే విషయం తెలుసుకున్న నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నాయకులు కష్ణానదిలో ఇసుక రీచ్ వద్దకు వెళ్ళకుండా గని ఆత్కూరు గ్రామ సమీపంలోనే రోడ్డుపై అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు రీచ్ వద్దకు వెళ్ళి పరిశీలన చేయాల్సిందేనని పోలీసులతో పట్టుబట్టారు. ఇసుక రీచ్ వద్దకు వెళ్ళటానికి ఎలాంటి అనుమతులు లేవని సిఐ ఐవి నాగేంద్ర కుమార్ నాయకులకు తెలిపారు. దీంతో పోలీసుల తీరును నిరసిస్తూ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సమయంలో టిడిపి నాయకులు, పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఉద్రిక్తత నెలకొంది. ఒక దశలో నేతలను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. అదే సమయంలో ఇసుక రీచ్ నుండి ఇసుకతో వస్తున్న లారీని నాయకులు నిలిపి అనుమతి పత్రాలు పరిశీలించారు. కేవలం 25 టన్నుల సామర్థ్యం గల లారీలో ఎలాంటి అనుమతులు లేకుండా 50 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నట్లు నేతలు గుర్తించి, పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. తమను అడ్డుకోవటం దుర్మార్గమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపట్నం : వైసీపీ నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీ పై నిరసన కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు మంగళవారం ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు టీడీపీ శ్రేణులు వినతిపత్రం సమర్పించారు. అన్ని నియోజకవర్గాల నాయకులంతా కలిసి నేడు (బుధవారం) విజయవాడ ఇబ్రహీంపట్నంలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ ఇసుక దోపిడీ గురించి టీడీపీ సేకరించిన ఆధారాలను డీఎంజీ డైరెక్టర్‌కు చూపించి వైసీపీ చేస్తున్న ఇసుక దోపిడీని అరికట్టాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలంటూ రెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిగూడెం పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక త్రవ్వకాల సందర్భంగా భూగర్భ జలాలు అడుగంటడం, పర్యావరణానికి హాని, భూసారం తగ్గిపోవడం పలు ఇబ్బందులు రైతాంగానికి కలుగుతున్నాయని, వెంటనే చర్యలు చేపట్టి అక్రమ ఇసుక త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా టిడిపి నాయకులు కోరారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

జగ్గయ్యపేట : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇసుక దందా, దోపిడీ, మాఫీయా నియంత్రించాలని మండలంలోని అనుమంచి పల్లి గ్రామంలో మంగళవారం ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు తెదేపా నేతలతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం జగ్గయ్యపేట తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహాశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.

గంపలగూడెం : మండల వ్యాప్తంగా వైసిపి ఇసుకాసురులు చేస్తున్న ఆగడాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల టిడిపి మంగళవారం ఆందోళన చేపట్టింది. ఈ మేరకు తహాశీల్దార్, ఎస్సై కార్యాలయాల వద్ద వినతిపత్రం సమర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి చావల దేవత్ ,సీనియర్ నాయకులు చెరుకూరు రాజేశ్వ రరావు ఇతర నేతలు పాల్గొన్నారు.


గంపల గూడెంలో...


జగ్గయ్యపేటలో

సహజమైన రాఖీలతో పండుగ

ప్రజాశక్తి - విజయవాడ : నగర పౌరులందరూ పర్యావరణ అనుకూల సహజమైన రాఖీలతో రాఖీ పండుగ జరుపుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... విజయవాడ నగరపాలక సంస్థ గ్రీన్ వేవ్స్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ కంపెనీ సహకారంతో ఎకో ఫ్రెండ్లీ రాఖీలను రూపొందించిందన్నారు. వివిధ మహిళా టైలర్ల నుండి వస్త్ర వ్యర్థాలను సేకరించి, దానితో అందమైన రాఖీని మహిళలు ఈ రాఖీలను తయారు చేశారని పేర్కొన్నారు.

జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ వినూత్న ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్, పెయింట్ పరిశ్రమలో పారదర్శకతను ప్రోత్సహించడంలో విస్తత ప్రచారం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ప్రచారానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

చదరంగం పోటీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ధ్యాన్ చంద్ జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సెప్టెంబర్ 3 తేదీ ఆదివారం జిల్లాస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫండమెంటల్ చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్ ఎస్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చు అని తెలిపారు. అండర్-8, 10, 12, 14 ఏజ్ గ్రూపులలోపోటీలు వుంటాయని తెలిపారు. చిన్నారుల కొరకు ప్రత్యేకమైన బహుమతులు ఉంటాయని, విజేతలకు నగదు ప్రోత్సాహకరంతో పాటు ట్రోఫీలు, సర్టిఫికెట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ చదరంగ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని, కోరారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు శుక్రవారం సాయంత్రం 8 గంటలలోపు తమ పేర్లను apchess.org, 90 30 30 88 11 ఫోన్ నంబర్లుకు సంప్రదించాలని కోరారు.

ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాలుర సబ్ జూనియర్స్ ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. పోటీలను మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ , శాసన సభ్యులు . మల్లాది విష్ణు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లు ఆడేందుకు మొత్తం 12 జట్లు ఆంధ్రప్రదేశ్‌లోని 6 జోన్ల నుంచి అర్హత సాధించాయి. దాదాపు 240 మంది క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఇంజన్ ఆయిల్ మొబిల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొబిల్ ఇంజిన్ ఆయిల్ సరికొత్త క్యాంపైనును ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని మొబిల్ రీజనల్ కార్యాలయంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ట్రక్కరులకు సహాయపడటానికి, వారు వారి ట్రక్కులకు సరైన నాణ్యత గల ఇంజనాయిలు ఎంపికలో సహాయపడటం వారి లక్ష్యం అన్నారు.. మొబిల్ ట్రక్కర్లకు ప్రాధాన్యత నిచ్చి వారి ట్రక్కులు, వాటి వయస్సుని బట్టి ఇంజనాయిలు ఎంపికను సులభతరం చేయటంలో సహాయపడుతుంది అన్నారు.